410) శ్రీ

ప॥ కేశవ నారాయణ కృష్ణ గోవింద ముకుంద। మూశినముత్తెమువలె మొక్కేము నీకు॥

చ॥ నెమ్మి జక్రాయుధుడవు నీవు గల వటుగాన। పమ్మి మాకు నెన్నడును భయమేలేదు।
యిమ్ముల లక్ష్మీపతివి యేలిక వైతివిగన। నమ్మితి మాకు సర్వసంపదలు గలవు॥

చ॥ పుట్టించినవాడవు భూధవుడ వటుగన। దట్టముగ నెంచగ బదస్థుడ నేను।
తొట్టి కరిరాజవరదుడ నీవే దిక్కుగన। గట్టిగా నాకోరిక లిక్కడ ఫలియించెను॥

చ॥ గరువపు గొల్లలకు గోవిందరాయవుగన। నిరంతరమును బాడి నిండెను మాకు।
చిరంతనదేవుడవు శ్రీవేంకటేశ్వర నీవు। పరము నిహము మాకు బలువుగా గలిగె॥